DC తెలుగు
దక్కన్ డిజిటల్ మీడియా

# కొదమసింహాలో లేనిది..మగధీరలో చూపించా

## భావోద్వేగ సన్నివేశాలపై రాజమౌళి








భావోద్వేగ సన్నివేశాలు మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సిద్ధహస్తుడు. అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకు లను అలరిస్తున్నాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయ డంలో ఆయనది ప్ఓరత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగ ధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం' చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. చిరంజీవి 'కొదమసిం హం' మూవీలో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోగా...అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదని రాజమౌళి భావించారు. అందుకే 'మగధీ ర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లా డతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివే శాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటా యి' అని రాజమౌళి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాజమౌళి ఎంబి 29 పనుల్లో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొం దుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటివరకూ మహేశ్‌బాబు కనిపించని సరికొత్త అవతారంపై దర్శనమివ్వనున్నారు


# పుష్ప-2 రిలీజ్ వేళ..మళ్లీ తెరపైకి గరికపాటి కామెంట్స్






ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పుష్ప 2' సినిమా రిలీజ్ కి దగ్గరపడుతున్న వేళా సోషల్ మీడియాలో కొత్త రచ్చ మొదలైంది. గతంలో ప్రముఖ ప్రవచనకారుడు గరికపాటి నరసింహారావు 'పుష్ప' సినిమాపై చేసిన వ్యాఖ్యలు మళ్ళీ ట్రెండ్ అవుతున్నాయి. 2021లో 'పుష్ప' సినిమా రిలీజ్ అయినా టైమ్‌లో ఇలాంటి సినిమాలు సమాజానికి హానికరం అంటూ గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే. ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే వ్యక్తిని హీరోగా చూపించడం ఎంతవరకూ సమంజసం. సినిమా మొత్తం స్మగ్లింగ్ చూపించి. చివరలో మంచిగా చూపిస్తాం తదుపరి భాగం వరకూ వేచి చూడండి అంటారు. ఇది ఎంతవరకూ న్యాయం. ఈలోపు సమాజం చెడిపోవాలా స్మగ్లింగ్ చేసే వ్యక్తి 'తగ్గేదే లే' అంటాడా. ఇప్పుడు అదొక ఉపనిషత్ సూక్తి అయిపోయింది. ఈ చిత్ర హీరో దర్శకుడు తనకు సమాధానం చెప్తే కడిగేస్తా. ఒక కుర్రాడు ఎదుటివ్యక్తిని కొట్టి.. 'తగ్గేదే లే' అంటున్నాడు. ఈ డైలాగ్ వల్ల సమాజంలో నేరాలు పెరిగిపోతున్నాయి. 'తగ్గేదే లే' అనేది హరిశ్చంద్రుడు, శ్రీరాముడు వంటి వారు వాడాలి. అంతేకానీ స్మగ్లర్లు కాదంటూ' ఆయన మండిపడ్డారు. అయితే అప్పుడు ఈ వ్యాఖ్యలు వైరల్ అయ్యి పెద్ద దుమారమే రేపాయి. గరికపాటికి సినిమా ఫ్యాన్స్‌తో సహా పలువురు సెలబ్రిటీలు కౌంటరు ఇచ్చారు. మళ్ళీ 'పుష్ప 2' రిలీజ్ నేపథ్యంలో ఈ వీడియో రిపీటెడ్ గా షేర్ అవుతోంది.

# రామ్ సరసన మిస్టర్ బచ్చన్ హీరోయిన్




నటుడు రామ్ పోతినేని హీరోగా కొత్త సినిమా పట్టాలెక్కింది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' విజయాన్ని అందుకున్న మహేశ్ ఈ చిత్రానికి దర్శకత్వం చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ఇందులో చిత్రబృందం పాల్గొన్నారు. దర్శకులు హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, శివ నిర్వాణతోపాటు సినీ ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని టీమ్‌కు అభినందనలు తెలిపారు. ముహూర్తపు షాట్‌కు హను రాఘవపూడి క్లాప్ కొట్టారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'డబుల్ ఇస్మార్ట్' తర్వాత రామ్ నటిస్తోన్న చిత్రమిదే. రామ్ 22వ సినిమాగా ఇది సిద్ధమవుతోంది. ఖీజూనీ 22గా ప్రచారంలో ఉంది. హై ఎనర్జీతో న్యూ ఏజ్ స్టోరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు సమాచారం. రామ్ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తారని వార్తలు వస్తున్నాయి. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్‌లు దీన్ని నిర్మిస్తున్నారు. 'మిస్టర్ బచ్చన్'తో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే.

# మేమిద్దరం విడిపోవాలనుకుంటున్నాం

## కోర్టుకు తెలిపిన ఐశ్వర్య...ధనుష్

తమిళ స్టార్ హీరో ధనుష్, సూపర్ స్టార్ రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్ జంట విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టుకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. వీరి దరఖాస్తుపై చెన్నై ఫ్యామిలీ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు వీరిద్దరూ తొలిసారి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విడిపోవడానికి గల కారణాలను కోర్టుకు తెలియజేశారు. తాము కలిసి ఉండాలనుకోవడం లేదని.. విడిపోవాలనే నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న కోర్టు తుది విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఆ రోజున తీర్పు వెలువరించనుంది. కాగా, ధనుష్-ఐశ్వర్య జంట తాము విడిపోతున్నట్లు 2022 జనవరిలో ప్రకటించిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల బంధానికి ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. '18 ఏళ్లపాటు స్నేహితులుగా, భార్యాభర్తలుగా, తల్లిదండ్రులుగా, శ్రేయోభిలాషులుగా అర్థం చేసుకొని మా ప్రయాణం కొనసాగించాం. ఇప్పుడు మేము వేరువేరు దారుల్లో ప్రయాణించేందుకు సిద్ధమయ్యాం. మేమిద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నాం' అంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటన చేశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ పెద్దకుమార్తె అయిన ఐశ్వర్య.. 2004 నవంబర్ 18న ధనుష్‌ను వివాహం చేసుకుంది. వీరికి యాత్ర, లింగ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. గత రెండేళ్లుగా వీరిద్దరూ విడివిడిగా జీవిస్తున్నారు. డివోర్స్ ప్రకటన తర్వాత ఈ జంట వారి కుమారుల పాఠశాల కార్యక్రమాలలో కనిపించారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలూ ఐశ్వర్య వద్దే ఉంటున్నారు. అప్పుడప్పుడు తండ్రి ధనుష్ వద్దకు వెళ్లి వస్తున్నట్లు తమిళ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

# అమరన్ అసురన్ మూవీలో సెల్ నంబర్

## నిర్మతకు విద్యార్థి లీగల్ నోటీసులు

అపరిచితుల నుండి ఫోన్‌కాల్స్ వస్తుండటంతో చెన్నైకి చెందిన వి.వి వాగీశన్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి అమరన్ నిర్మాతలకు లీగల్ నోటీసులు పంపాడు. దీనిక్కారణం సినిమాలోని ఓ సీన్ కావడం గమనార్హం. ఇంతకీ విషయమేంటంటే అమరన్‌లో కొన్ని సెకన్ల పాటు సాగే సన్నివేశంలో సాయి పల్లవి తన ఫోన్ నంబర్ వ్రాసిన నలిగిన కాగితాన్ని విసురుతుంది. అయితే ఈ సీన్‌తోనే విద్యార్థికి కష్టాలు మొదల య్యాయి. ఆ ఫోన్ నంబర్‌లో ఒక అంకె స్పష్టంగా కనిపించక౯పోయినప్పటికీ.. ఆ నంబర్ మాత్రం సదరు విద్యార్థి ఫోన్ నంబర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. దీంతో చాలా మంది సాయిపల్లవితో మాట్లాడొచ్చనే ప్రయత్నంలో ఆ నంబర్‌కు ఫోన్ చేశారు. అయితే రిపీటెడ్‌గా కాల్స్ వస్తుండటంతో వాగీశన్ తన ఫోన్‌ను మ్యూట్ చేశాడు. ఆ తర్వాత కొన్ని వాయిస్ మెసేజ్‌లు విన్న తర్వాత తన మొబైల్ నంబర్ అమరన్ స్క్రీన్‌పై చూపించినట్టు నిర్ధారణకు వచ్చాడు.ఫోన్ కాల్స్ తనకు తీరని కష్టాలు తెచ్చిపెట్టడమే కాకుండా మానసిక వేదనకు గురి చేస్తుండటంతో.. దీనికి పరిష్కారం చూపించాలని కోరుతూ వాగీశన్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియస్వామి, హీరో శివకార్తికేయన్ (“S□\JJd□_s˜`r□“SJ□) సోషల్ మీడియాలో ట్యాగ్ చేశాడు. అయితే దీనిపై ఎలాంటి స్పందన లేకపోవడంతో తనకు రూ. 1 కోటి నష్టపరిహారంగా ఇవ్వాలని పరువు నష్టం దావా వేశాడు.తన ఆధార్, బ్యాంక్ కార్డ్స్‌తో ఇతర అకడమిక్ ఎ÷-లాట్‌ఫామ్స్‌తో ఫోన్ నంబర్ లింక్ అయి ఉన్న నేపథ్యంలో.. తన ఫోన్ నంబర్ మార్చబోనని వాగీశన్ చెబుతున్నాడు. మరి వాగీశన్ దావాపై అమరన్ టీం ఎలా స్పందిస్తుందో చూడాలి.